సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ధ్యేయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించామని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించారు. రామచంద్రపురం పరిసర గ్రామాల నుంచి వివిధ సమస్యలపై 800 మంది అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ శాఖల అధికారులు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, రామచంద్రపురం రూరల్ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారం వేగవంతం

- కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులోగా వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని ప్రజల నుంచి అర్జీలను సుమారుగా 255 ఆయన స్వీకరించారు. అనం తరం జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారించి తగు పరిష్కార మార్గాలు చూపుతూ ఎండార్స్మెంట్ చేయాలని ఆదేశించారు. అర్జీలు పునరావతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరిం చాలని సూచించారు. పారదర్శకంగా అర్జీల పరిష్కార ప్రక్రియలను నిర్వహించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలనాన్రు. అదే సమయంలో అర్జీదారుడికి సంతృప్తికర పరిష్కారం లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్జీదారులను ఉద్దేశించి మాట్లా డుతూ ఫిర్యాదులను వెబ్సైట్ ద్వారా ఆన్‌లైన్లో స్వీకరించి వచ్చిన తర్వాత సంబంధిత శాఖలకు పంపబడతాయ న్నారు. పరిష్కార తర్వాత పౌరులకు ఫిర్యాదు స్టేటస్ సమాచారం ఇస్తారన్నారు. ప్రతి సోమవారం ప్రజల ఫిర్యాదులను అధికారు లకు ప్రత్యక్షంగా తెలపవచ్చునన్నారు. పౌరులు తమ ఫిర్యాదుల స్థితి గతులు 1100 ఫోన్ చేసి తెలుసుకునే అవకాశం ఉందన్నారు. అధికారుల పనితీరును మెరుగుపర చడానికి, పారదర్శకతను పెంచడానికి స్టేటస్ ట్రాకింగ్ హెల్ప్‌లైన్, వెబ్, యాప్, విభిన్న మార్గాల్లో ఫిర్యాదు చేసుకునేలా పౌరులకు సౌలభ్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ వేదిక ప్రజలకు నేరుగా ప్రభుత్వ అధికారులతో సంభాషించు కునే మార్గాన్ని అందిస్తోంద నీ అదే సమయంలో అధికా రుల పనితీరు పర్యవేక్షణ కూడా పెరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు సుపరిపాలన అందిం చేందుకు అవకాశం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి డిఆర్ఒ కె.మాధవి, సమగ్ర శిక్ష ఎపిసి జి.మమ్మీ, డిఎల్‌డిఒ రాజేశ్వరరావు, జిల్లా స్థాయి అధికారులు తది తరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయంలో అర్జీల స్వీకరణ

కపిలేశ్వరపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీదారులు పోటెత్తారు. ఈ సందర్భంగా గృహనిర్మాణాలకు, ఇళ్ల స్థలాలకు, ప్రభుత్వ ఆర్థిక సాయం కోసం, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్జీదారలుఉ ఎంపిడిఒ హెచ్.భానోజీ రావు కు దరఖాస్తులను అందజేశారు. అనంతరం ఎంపిడిఒ భానోజీరావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు కేటాయించాలంటూ 135 దరఖాస్తులు, ల్యాండ్ సర్వే కి సంబంధించి మూడు దరఖాస్తులు, రేషన్ కార్డు కోసం ఒకటి, గృహ నిర్మాణం కోసం ఒకటి, మైనార్టీ సమస్యపై ఒకటి, దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి జానకి రామయ్య, హౌసింగ్ ఎఇ శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి.రవి, తదితరులు, పాల్గొన్నారు.

రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయంలో 8 అర్జీల స్వీకరణ

రామచంద్రపురం: పట్టణంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 8 అర్జీలు వచ్చినట్లు ఆర్‌డిఒ డి.అఖిల తెలిపారు. వివిధ గ్రామాల నుంచి అర్జీదారులు వచ్చి పలు సమస్యలపై అర్జీలు అందజేశారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న దళితులు

ఆక్రమణదారులపై చర్యలకు డిమాండ్

- కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు
- దళిత భూములను తిరిగి వారికే అప్పగించాలి
- కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

దళితులకు చెందిన ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు అల్లవరం మండలం, తుమ్మలపల్లి గ్రామంలో ఆరుగురు దళితుల కుటుంబాలకు చెందిన డి-పట్టా భూమిని కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన గుత్తుల సత్యనారాయణ కుమారులు నాగరాజు, దుర్గ ప్రసాద్‌లు దౌర్జన్యంగా ఆక్రమించుకోవడాన్ని వ్యతిరేకిస్తూ, ఈ సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సోమవారం కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలతో కలిసి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు మాట్లాడుతూ1975 సంవత్సరానికి ముందు ఉమ్మడి గ్రామ పంచాయతీ అయిన కొమరగిరిపట్నంలో తుమ్మలపల్లి గ్రామానికి చెందిన పేద దళితులైన 12 మంది కుటుంబాలకు అప్పట్లో ప్రభుత్వం ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ఒక్కో కుటుంబానికి 94 సెంట్ల భూమిని ఇచ్చిందన్నారు. ఈ భూమిని కొమరగిరిపట్నం కడదరి ప్రాంతంలోని సర్వే నెం.1025-1 హెచ్ తదితర సర్వే నెంబర్లలో భూమిని పేదలకి అప్పగించిందన్నారు. అప్పట్నుంచి వారి స్వాధీనంలో సాగు చేసుకుంటున్నారన్నారు. ఈ భూమికి 1982 వరకు పన్నులు కూడా చెల్లించిన రికార్డులు ఉన్నాయన్నారు. అయితే, అనారోగ్యం, అవగాహనా లేమి కారణంగా కొంతకాలం సాగుకు దూరంగా ఉన్నారన్నారు. దీనిని ఆసరాగా తీసుకుని, కొమరగిరి పట్టణానికి చెందిన గుత్తుల సత్యనారాయణ కుమారులు గుత్తుల నాగరాజు, గుత్తుల దుర్గారావు అను వ్యక్తులు ఆ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకుని సాగు చేస్తున్నారు. వారు అబద్ధపు లీజు పత్రాలు సృష్టించి, పేద కుటుంబాలను బెదిరింపులకు గురిచేస్తూ అక్రమంగా భూమిని అనుభవించడాన్ని ఖండిస్తున్నామన్నారు ఆక్రమణదారులు గుత్తుల సత్యనారాయణ కుమారులు గుత్తుల నాగరాజు, గుత్తుల దుర్గారావులపై క్రిమినల్ చర్యలు తీసుకుని బాధిత దళిత కుటుంబాలకు తిరిగి భూమిని అప్పగించాలని డిమాండ్ చేశారు. గతంలో బాధితులు చేసిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు అప్పటి అల్లవరం మండల రెవెన్యూ అధికారి గ్రామాన్ని సందర్శించి, ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి, భూమిని బాధితులకు అప్పగిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే తహశీల్దార్ బదిలీ కావడంతో ఆ సమస్య పరిష్కారం మధ్యలోనే ఆగిపోయిందన్నారు. కలెక్టర్ కలగజేసుకుని బాధిత పేద దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు అన్యాయం చేస్తున్న భూస్వాములపై చర్యలు తీసుకోకపోతే, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తక్షణం భూమిని పేదలకు ఇవ్వాలని నిర్లక్ష్యం వహిస్తే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆక్రమణకు గురైనటువంటి భూమిని స్వాధీనం చేసుకుని అర్హులైన దళిత పేద కుటుంబాలకు సంఘం ఆధ్వర్యంలో అప్పగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, చింతా వీరప్రసాద్, యలమంచిలి రమేష్, బల్ల శ్రీనివాస్, యలమంచిలి మోహన్‌రావు, బల్ల నాగరాజు, చెవల సురేంద్ర, నాతి సూర్యనారాయణమూర్తి, మాకే లోకేష్, విప్పర్తి వర ప్రసాద్, పొలమూరి శ్రీనివాస్, కుంచే రెడ్డిబాబు, కుంచే సహదేవుడు, కుంచే వర్మ, కుంచే సురేష్, కుంచే రమేష్, కాకర అర్జున్‌రావు, చింతా దేవి,యలమంచిలి మణి, బల్ల చంద్రకాంతం, బల్ల నాగవేణి,వడ్డి అధిలక్ష్మి,కుసుమే మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమూర్తి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో సోమవారం యూత్ కాంగ్రెస్ నాయకుడు పి.ఉదయ భాస్కరవర్మ ఆధ్వర్యంలో కుసుమ కృష్ణమూర్తి సంస్మరణ సభ జరిగింది. పలువురు నాయకులు మాట్లాడుతూ కృష్ణమూర్తి నిబద్ధత కలిగిన రాజకీయ నేతగా, దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు. తొలుత కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి.జగ్గప రాజు, వడ్డి నాగేశ్వర రావు, దివి వెంకన్నబాబు, గోడి భాస్కరరావు, కె.అచ్యుత రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రావులపాలెం

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఎల్ఐసి ఏజెంట్ పాశం చింతారావు యాదవ్‌కు రావులపాలెం ఎల్ఐసి ఏజెంట్లు యూనియన్ సోమవారం ఆర్థిక సాయం అందజేసింది. కుడిచేతి కాలర్‌బోన్ విరిగిపోవడంతో ఆయన ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా రావులపాలెం ఎల్ఐసి ఏజెంట్లు అసోసియేషన్ అధ్యక్షుడు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నాయుడు వెంకట్రావు ఆధ్వర్యంలో ఎల్ఐసి ఏజెంట్లు చింతారావును పరామర్శించారు. అనంతరం ఆయనకు రూ.5,000 సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పెరవలి వెంకటేశ్వరరావు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, డిఆర్‌కె.రాజు, ట్రెజర్ సూరంపూడి శ్రీనివాసరావు, సీనియర్ ఏజెంట్ గంధం నరసింహమూర్తి పలువురు ఎల్ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు

సర్వేను విజయవంతంగా పూర్తిచేయాలి

ప్రజాశక్తి -ఆత్రేయపురం

సిబ్బంది సమన్వయంతో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఒ బికెఎస్-ఎస్.వెంకట రామన్ అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన పంచాయతీ కార్యదర్శులు సంక్షేమ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను ఈనెల 15 తేదీ నుంచి వచ్చే నెల జనవరి 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్వేను అనంతరం గ్రామ/వార్డు సచివాలయ ప్రత్యేక డిప్యూటీ ఎంపిడిఒ కె.రమేష్ బాబు మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు జారీ చేయబడుతుందన్నారు. భవిష్యత్తులో అమలయ్యే అన్ని ప్రభుత్వ పథకాలు, సేవలు ఈ ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ఆధారంగానే అందుబాటులోకి వస్తాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ పివిఆర్‌కె.రాజు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు డాక్టరేట్ అందజేత

ప్రజాశక్తి-మామిడికుదురు.

జిల్లా పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదరాడకు చెందిన నల్లి శ్రీనివాస్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరిగిన సమావేశంలో తనకు డాక్టరేట్ పట్టా అందించారని శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టోలోసా మెక్సికో యూనివర్సిటీ ప్రతినిధులు దీన్ని అందించారన్నారు. శ్రీనివాస్‌ని నూటికుర్తి సత్యనారాయణ, స్థానికులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

సిఐటియు మహాసభ జయప్రదానికి పిలుపు

సమావేశంలో పాల్గొన్న నగర పంచాయతీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

విశాఖలో జరిగే సిఐటియు 18వ జాతీయ మహాసభకు ఉద్యోగ, కార్మిక సంఘాలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ముమ్మిడివరం నగర పంచాయతీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకుడు పెట్టా శివప్రసాద్ పిలువు నిచ్చారు. నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శివ ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని తొలుత సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాలు అమలు చేస్తున్న ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ, సరళీకరణ విధానాలను తిప్పి కొట్టేందుకు డిసెంబర్ 31 నుంచి జనవరి 4వరకు జరిగే జాతీయ మహాసభకు ఉద్యోగ, కార్మిక, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయలు వెంకటేష్, ఎం.శ్రీనివాస్, నక్కా అరుణ్ కుమార్, గుత్తుల రమేష్, రాంబాబు, పలివేల ఆనంద్, కాకి రాంబాబు,కాంద్రేగుల శివ, ఎస్.అజయ్ కుమార్, నిమ్మకాయల మహాలక్ష్మి, రేవు వెంకటలక్ష్మి, పలువురు పాల్గొన్నారు.

కందికుప్ప గ్రామంలో సిఐటియు జెండా ఆవిష్కరణ

కాట్రేనికోన: విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18వ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు గుదే దుర్గా ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని కందికుప్ప గ్రామ శివారు గురువు పేటలో తన ఇంటి పైన సిఐటియు జెండాను ఎగరేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో, 1970 కలకత్తాలో మొట్టమొదట మే 30వ కార్మిక హక్కుల కోసం, పోరాడే సంఘంగా సిఐటియు ఏర్పడిందన్నారు. ఈనెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే అఖిల భారత జాతీయ మహాసభలకు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ప్రస్తుతం ప్రపంచీకరణకు, ప్రయివేటీకరణకు, సరళీకరణకు, వ్యతిరేకంగానూ, కార్మిక వ్యతిరేక చట్టాలు లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా, కార్మిక, కర్షక, రైతు, మైనారిటీ హక్కుల కోసం సిఐటియు పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంగాదేవి, విజయ, సత్యనారాయణ అమ్మ, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోన మండలం కందికుప్పలో సిఐటియు జెండా ఆవిష్కరణ

ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి - మామిడికుదురు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ మేనేజర్ సిహెచ్.శ్రీనివాసులు అన్నారు. రాజమండ్రి రీజియన్ పరిధిలో 54 బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ లు పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. పాశర్లపూడిలో కొత్త భవనంలోకి బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ ని సోమవారం జనరల్ మేనేజర్ రితేష్‌కుమార్ ప్రారంభించారు. జిఎం మాట్లాడుతూ స్థానికంగా 1982లో ఈ ప్రాంతంలో బ్రాంచ్ ఏర్పాటు చేశామని సుమారు 43 ఏళ్లుగా ఈ బ్రాంచ్ ద్వారా ఖాతాదారులకు సేవలు అందిస్తున్నామన్నారు. రీజియన్ పరిధిలో రూ.10 వేల కోట్ల వ్యాపారం జరుగుతుందన్నారు. క్యాష్ కౌంటర్‌ను బాలబాలాజీ దేవస్థానం సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు ప్రారంభించారు. ఇతర బ్యాంకులు అందించే అన్ని రకాల రుణాలు బ్రాంచ్ నందు అందిస్తున్నామన్నారు. డ్వాక్రా సంఘాలకు జిఎం చేతుల మీదుగా రుణాలు అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ జె.రాజా, ఉద్యోగులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

పడవ, ముగ్గుల పోటీలు విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో జనవరి 11,12,13, తేదీలలో నిర్వహిస్తున్న పడవల పోటీలు, ముగ్గుల పోటీలు విజయవంతం చేయాలని తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావు అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డ్వాక్రా సంఘాల విఒఎలతో సమావేశం నిర్వహించారు. మండలంలోని 17 గ్రామాలలో డ్వాక్రా సంఘాల మహిళలు, ఇతర మహిళలు సంక్రాంతి సంబరాలు భాగంగా ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలలో పాల్గొనేలా మోటివేట్ చేసి సంబరాలను జయప్రదం చేయాలని విఒఎలను తహశీల్దార్ కోరారు. ముందుగానే పోటీల్లో పాల్గొన్న మహిళలు రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బికెఎస్ ఎస్.వెంకట రామన్, వెలుగు అధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీలలో రాజ్ తరుణ్ ప్రతిభ

ప్రజాశక్తి - అల్లవరం

భీమవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ర్యాపిడ్ చెస్ పోటీలలో ఎలువల్లంక గ్రామం మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థి గంటా రాజ్ తరుణ్ అండర్-09 కేటగిరీలో ద్వితీయ స్థానం సాధించాడు. జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ తాడి వెంకట సురేష్ తదితరులు రాజ్‌తరుణ్‌ను అభినందించారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

మగటపల్లి పంచాయతీలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని ప్రభుత్వం కార్యాలయాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మామిడికుదురు: ప్రత్యేక రాష్ట్రం కోసం తన ప్రాణాలు సైతం అర్పించిన ధన్యజీవి పొట్టి శ్రీరాములు అని జెడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు కొనియాడారు. మగటపల్లి పంచాయతీలో సర్పంచ్ సూరిసెట్టి లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయములో పొట్టి శ్రీరాము లు చిత్రపటానికి ఎంపిడిఒ జి.భవాని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి కె.వెంకటేశ్వరరావు, మండల పరిషత్తు ఉద్యోగులు తదితరులు ప్లాల్గొన్నారు. **ఆత్రేయపురం:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట రామన్ తది తరులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పివి.ప్రసాదరావు, డిప్యూటి ఎంపిడిఒ పివిఆర్‌కె.రాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి.రామస్వరూప్, గ్రామ సచివాలయ డిప్యూటి ఎంపిడిఒ కె.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని రామచంద్రపురంలోని వాసవి కళ్యాణ మండపం లో నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులు కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ భానోజీ రావు ఆధ్వర్యంలో, వల్లూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం చిట్టూరి వెంకట శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ముమ్మిడివరం ఎంపిడిఒ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

కార్యక్రమాల్లో మండల పరిషత్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,, తదితరులు, పాల్గొన్నారు. **కొత్తపేట:** విద్యా బాల మందిర్ హైస్కూలు లో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి నిర్వహించారు. కరస్పాండెంట్ రామోజు అనురాధ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూకపెయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని ఎంపిడిఒ జెయల్ యన్ దీక్షితులు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జెయల్‌యన్.దీక్షితులు, డిప్యూటి ఎంపిడిఒ, ఉపాధి హామీ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



క్రీడలకు ప్రభుత్వ ప్రాధాన్యత

ప్రజాశక్తి - కొత్తపేట

కూటమి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తోందనికొత్తపేట గ్రామ సర్పంచ్ బూసి విజయలక్ష్మి అన్నారు. సోమవారం డివిజన్ స్థాయి టీచర్స్ గేమ్స్ ఉప విద్యాశాఖాధికారి పి.రామలక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో ఎంఇఒ ఎమ్.హరిప్రసాద్ అధ్యక్షతన ప్రారంభించారు. జాతీయ పతాకాన్ని గ్రామ సర్పంచ్ బుసి విజయలక్ష్మి, క్రీడా పతాకాన్ని పాఠశాల ఛైర్మెన్ కుడిపూడి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. పురుషుల క్రికెట్ మ్యాచ్‌ను రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దె ఆదినారాయణ, మహిళల త్రో బాల్‌కోర్ట్‌ను కంఠంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. త్రో బాల్‌లో అంబాజీపేట, పి.గన్నవరం టీంలు ఫైనల్‌కు చేరుకున్నాయి. పురుషుల క్రికెట్ నందు కొత్తపేట, పి.గన్నవరం, ఆత్రేయపురం, అంబాజీపేట టీంలు సెమీఫైనల్ కు చేరుకున్నాయి. ఈకార్యక్రమానికి కొత్తపేట డివిజన్ పరిధిలో గల ఏడు మండలాల విద్యాశాఖాధికారులు కె.లీలావతి, కె.వెంకటేశ్వరరావు, మోకాప్రకాష్, శ్రీనివాసరావు, బి.అప్పాజీ, శ్రీనివాసరాజు, ఎ.సత్యనారాయణ, వ్యాయమ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఎన్.సత్యనారాయణ, ఎ.ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ తదితరులు

రమణారావు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గుడ్‌సీడ్ ఫౌండేషన్ స్థాపించి పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు కొనియాడారు. రమణారావు పుట్టినరోజు వేడుకలను సోమవారం ఆయన స్వగ్రామమైన చల్లపల్లి పంచాయతీ జగ్గరాజుపేట లోని స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్‌ను ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయెల్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాం బాబు, ప్రజా ప్రతినిధులు నాయకులు మధ్య రమణారావు, సునీత దంపతులు, కుటుంబ సభ్యులు కట్ చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాలను నిర్వహించారు. వికలాంగులకు నూతన వస్త్రాలను రమణారావు, సునీత దంప తులు అందజేశారు. పుట్టినరోజు సందర్భంగా రమణారావు, సునీత దంపతులను ప్రజా ప్రతినిధులు నాయకులు, అభిమానులను దుశ్శాలువాలు కప్పి గజమాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.


రమణారావును అభినందిస్తున్న ఎంఎల్‌సి ఇజ్రాయెల్

జడ్జి రహ్మతుల్లాకు అభినందన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఇటీవల జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులను పరిష్కరించి జిల్లాలో మొదటి స్థానంలోనూ, రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచే విధంగా కృషి చేసిన మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, జడ్జి మహమ్మద్ రహంతుల్లాకు ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అభినందనలు తెలిపింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సివిల్ కోర్టు ప్రాంగణంలో సోమవారం జడ్జి ఛాంబర్ నందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి మహమ్మద్ రహంతుల్లాను కలిశారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వర రావు, సిఐ మోహన్‌కుమార్, అమలాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లి అజయ్ కుమార్, ఎజిపి కాశీ సిద్ధార్థకుమార్, సీనియర్ న్యాయవాదులు టి.తాతారావు, డి.ఆంజనేయులు, ఆర్ఎస్ఎన్ మూర్తి, ఎస్.ఎస్.రాజు, జి.రామారావు, టి.శాంతి సుధా, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పాడా కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ కుంచె చిన్న మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ పేరుతో అగ్రహారం సిఎంసి వెనుక ఉన్న ఊర చెరువు గట్టు తొలగించి ఎర్ర మట్టితో రోడ్డు వేయడం జరుగుతున్నదన్నారు. చెరువు, కాలువ గట్టను ఆక్రమించకుండా రెవెన్యూ అధికారులు సర్వే చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న చెరువు గట్టుపై షెడ్లు నిర్మించడం జరిగిందని, అది గ్రామకంఠం 250 /1సర్వే నెంబరులో ఉందన్నారు. ఇరిగేషన్ సంబంధించిన అధికారులు గతంలో పెట్టిన అర్జీకి బదులు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనేటి రాజు, నాగేశ్వరరావు, మణి, అప్పారావు, వి.నాగు పాల్గొన్నారు.

20 నుంచి ఆర్టిసి మాసోత్సవాలు

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 20వ తేదీ నుంచి ఏపిఎస్ఆర్టిసి ఆధ్వర్యంలో కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆర్టిసి జిల్లా ప్రధాన అధికారి ఎం.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మాసోత్సవాల్లో అన్ని ముఖ్య కేంద్రాల్లో 10 కిలోమీటర్ల లోపు దూరానికి, అతి తక్కువ ఛార్జీలతో తక్కువ సమయంలో డోర్ డెలివరి సేవలు అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని తుని, అన్నవరం, జగ్గంపేట, ఏలేశ్వరం, సామర్లకోట, పెద్దాపురం, కాకినాడ పార్శిల్ కౌంటర్ల నుంచి వస్తువులను డోర్ డెలివరి విధానంలో బుక్ చేసుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గ్రామీణ ప్రజలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నట్టు దేవర్ హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ విజయ, అంజినాయక్ తెలిపారు. సోమవారం హాస్పటల్ 9వ వార్షికోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందించారు. అలాగే అన్ని రకాల వైద్య పరీక్షలకు రాయితీ కల్పించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అధినేతలు డాక్టర్ అంజి నాయక్, విజయ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలని సదుద్దేశంతో తొమ్మిదేళ్ల క్రితం ఆసుపత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం వైద్య సిబ్బందిని సన్మానించారు.

గొల్లప్రోలులో కొనసాగుతున్న పోలీస్ పికెట్

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్థానిక కొత్తపేట ప్రాంతంలో క్రైస్తవులు ఆదివారం ప్రశాంతంగా చర్చిలో ప్రార్థనలు జరుపుకున్నారు. మండలం తహశీల్దార్ రామ్‌కుమార్ ఆదేశాలతో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించి పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. వారం రోజులుగా ఆ ప్రాంతంలో పోలీస్ పికెట్ కొనసాగుతోంది.

కోటి సంతకాల ప్రతులతో ర్యాలీ

పాల్గొన్న వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ వైసిపి పిలుపు మేరకు ప్రజలు చేసిన కోటి సంతకాల ప్రతులను సోమవారం అంబాజీపేట మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా కేంద్ర కార్యాలయానికి పంపించారు. వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరలన జరిగే నష్టాలను వివరిస్తూ ప్రజల నుంచి మద్దతు కూడగట్టామన్నారు. దానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. లక్ష్యానికి మించి సంతకాలు సేకరించామన్నారు. మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరించే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు జెండా ఊపి ర్యాలీ సాగనంపారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ పాముల రాజేశ్వరీ దేవి, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, జిల్లా ఏడు నియోజకవర్గాల మాజీ ఎంఎల్‌ఎలు, ప్రజాప్రతినిధులు,వైసిపి శ్రేణులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

అమలాపురం వెళ్లిన పార్టీ శ్రేణులు

మామిడికుదురు: వైసిపి మండల శాఖ అధ్యక్షులు బొలిశెట్టి భగవాన్ అధ్యక్షతన రాజోలు నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు మాజీ మంత్రి గొల్లపల్లి, పరి శీలకులు కర్రి పాపారాయుడు ఆధ్వర్యంలో ర్యాలీగా అమలాపురం బయలుదేరి వెళ్లారు. పి.గన్నవరం నియోజకవర్గానికి చెందిన కోటి సంతకాల సేకరణ ప్రతులతో మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము అధ్యక్షతన మాజీ ఎంఎల్‌ఎ పాముల రాజేశ్వరిదేవి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ర్యాలీగా అమలాపురం వెళ్లారు. ఈ కార్యక్రమంలో రెండు నియోజకవర్గాల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. **రావులపాలెం:** వైసిపి కోటి సంతకాల సేకరణ ప్రతుల పంపించే కార్యక్రమాన్ని సోమవారం స్థానిక కోనసీమ ముఖద్వారం వద్ద వైసిపి కోటిసంతకాల సేకరణ ప్రతులను తాడేపల్లి క్యాంపు కార్యాలయంకు తరలించేందుకు పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబాజీపేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న జగ్గిరెడ్డి, విశ్వరూప్

ఇంధన పొదుపు వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్ నుంచి నిర్వహించిన జాతీయ ఇంధన పొదుపు వారో త్సవాల ర్యాలీని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఇంధన పొదుపు భవిష్యత్తు అవసరాలకు మదుపు అని అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ఇంధన శక్తి ఆదా, ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన పెంచడం, విద్యార్థులు సంస్థలు సామాన్య ప్రజల్లో ప్రవర్తనలో మార్పు తీసుకురావడం ప్రధాన లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో వ్యాస, చిత్రలేఖన, క్విజ్, పోస్టర్, చిన్న ప్రసంగ పోటీలు ఇంధన పొదుపు, పునరుత్పాదక శక్తి అంశాలపై నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువత కోసం ఎనర్జీ సేవింగ్ సంకల్పం కార్య క్రమం తీసుకుని ప్రతిరోజూ కనీసం ఒక ఇంధన పొదుపు చర్యను పాటించాలనే ప్రతిజ్ఞ ప్రమాణం చేయించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుప త్రులు, స్థానిక సంస్థల్లో లైటింగ్, ఏసీ, పంపులు వంటి వినియోగంపై సాదాసీదా ఎనర్జీ ఆడిట్ నిర్వహించి, ఎక్కడ తగ్గించవచ్చో సూచనలు ఇవ్వాలన్నారు. కార్యాలయ సమయాలలో అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు, కంప్యూ టర్లు ఆఫ్ చేయడం, ఎల్ఇడి బల్బులు, స్టార్ రేటెడ్ పరికరాలు వినియోగం వంటి మంచి పద్ధతులను అధికారుల ద్వారా తెలి యజేయాలన్నారు. గ్రామాలు, వార్డుల స్థాయిలో ర్యాలీలు, హ్యూమన్ చైన్, బైక్ ర్యాలీ వంటి కార్యక్ర మాలతో విద్యుత్ ఆదా భవిష్యత్ రక్షణ వంటి నినాదాలతో ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షకు ఇంజినీర్ బి.రాజేశ్వరి, ఇంజినీరింగ్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ఇంధన పొదుపు వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

రామచంద్రపురం: ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా సోమవారం మంత్రి వాసంంశెట్టి సుభాష్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈనెల 14 నుండి 20 తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించి ప్రజలకు ఇంధన పొదుపుపై అవగాహన కల్పిస్తారని. రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాల రావు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎం వెంకటరమణ , విద్యుత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యవేక్షిస్తున్న నీటి సంఘం చైర్మన్ శ్రీనివాస్

చింతలూరు కాలువ పరిశుభ్రతకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు నుంచి వెదురుమూడి వెళ్ళే పంట కాలువ పరిశుభ్రతకు చర్యలు చేపట్టినట్లు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో రైతులతో కలిసి సోమవారం పనులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. తన సొంత నిధులతో భారీ ప్రొక్లెయిన్ ఏర్పాటుచేసి పంట కాలువలోని గుర్రపు డెక్క, తూడు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగింపులు పూర్తిస్థాయిలో చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కొత్తపేట ఆర్‌డిఒ పి.శ్రీకర్ రబీ సాగుకు పంట కాలువలు పరిశుభ్రత కోసం సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా సాగునీటిని అందించాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. దీనిపై ఇప్పటికే కాలువల పరిశుభ్రతకు ఖర్చు చేసిన నిధులు విడుదల కాలేదని ఆర్థికంగా ఇబ్బందులు నీటి సంఘ ప్రతినిధులు ఎదుర్కొంటున్నట్లు ఆర్‌డిఒకు శ్రీనివాస్ వివరించానన్నారు. గత ఏడాది కాలంలో పంట కాలువల పరిశుభ్రతకు వెచ్చించిన మా సొంత నిధులు విడుదల చేయాలని ఆర్‌డిఒకు వివరించినట్లు ఆయన తెలిపారు. దీనిపై ఆర్‌డిఒ సానుకూలంగా స్పందించారని కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి పాత బకాయిలతో పాటు కొత్త నిధులు విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా సహకరిస్తూ ఈ డస్ట్ బిన్ లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున్ ఖర్గేను కలిసిన గౌతమ్

ప్రజాశక్తి - అంబాజీపేట

ఎఐసిసి ఎస్‌సి విభాగం జాతీయ కో ఆర్డినేటర్‌గా ఇటీవల నియమితులైన జంగా గౌతమ్ ఢిల్లీలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను మర్యాదపూర్వకంగా కలశారు. ఢిల్లీలో ఆదివారం జరిగిన ఓటు చోరీ గద్దీ చోడ్ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ అనంతరం ఖర్గేను జంగా గౌతమ్ కలుసుకొని ఎస్‌సి విభాగంలో జాతీయ కోఆర్డినేటర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఖర్గే ఆదేశించినట్లు గౌతమ్ తెలిపారు. రాజ్యాంగాన్ని తీసి వేసేందుకు బిజెపి కుట్రలు చేస్తోందని, కాంగ్రెస్ పార్టీ నేతత్వంలో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంలో దళితులను భాగస్వామ్యం చేసేందుకు కృషి చేయాలని ఖర్గే తెలిపారన్నారు.

గౌతమ్‌తో మాట్లాడుతున్న ఖర్గే

వ్యర్థాలను నివారించేందుకు చర్యలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

కాలవల్లోకి వదులుతున్న వ్యర్థాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని తూర్పు డెల్టా ఛైర్మన్ మొరాలశెట్టి సునీల్‌కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం ఇరిగేషన్ మంత్రి కార్యాలయ ఓఎస్‌డి సుబ్బరాజుతో చర్చించినట్లు ఆయన స్థానిక మీడి యాకు తెలిపారు. పిఠాపురం బ్రాంచ్ కెనాల్ ఆధునికీకరణ, డెల్టా పరిధిలో ఉన్న లాకు లకు మరమ్మతులు, చేపల చెరువులు, ఇండస్ట్రియల్ నుంచి పంట కాలువల్లోకి వదులు తున్న వ్యర్థాల నియంత్రణ వంటి అంశాలపై ఆయనతో చర్చించినట్లు వెల్లడించారు.

యుటిఎఫ్ జిల్లా కోశాధికారిగా కేశవరావు

ప్రజాశక్తి - మామిడికుదురు

జిల్లా యుటిఎఫ కోశాధికారిగా మరోసారి చెల్లుబోయిన కేశవరావు ఎన్నికయ్యారు. రాయ వరంలో జరిగిన జిల్లా యుటిఎఫ్ సమావేశంలో జిల్లా కార్యవర్గం ఎన్నిక జరిగింది ఎన్నికలలో మామిడి కుదురు మండలం నుంచి సేట్ కౌన్సిలర్‌గా కె.అరుణజ్యోతి, ఎఫ్.డబ్ల్యుఎస్ డైరెక్టర్‌గా బి.పెద్దిరాజు, సభ్యులుగా వి.మహాలక్ష్మిలు ఎన్నికయ్యారు. వీరికి. మామిడ కుదురు మండల శాఖ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

అన్నదానానికి విరాళం అందించిన దాతలు

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి విశాఖకు చెందిన తమ్మా కామేశ్వరరావు, జ్యోతి దంపతులు సోమవారం రూ.లక్ష విరాళం అందించారు. దాతలు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎమ్‌కెటిఎన్. ప్రసాద్ స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాల సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వృద్ధుల ఆశ్రమ భవన నిర్మాణ పనులను ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఇఒ రాజా సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభ్యున్నతికి, క్షేత్రస్థాయిలో ప్రజలకు హెచ్ఇఒగా ఎవివి.రాజా అందించిన సేవలను అభినందనీయమనిరాజమహేంద్రవరం సెంట్రల్ జైల్ వైద్యాధికారి పి,భవానీశంకర్, వైద్యాధికారులు డి.సాయికిషోర్, కె.భాగశ్రీ కొనియాడారు. మండలంలోని పెదపళ్ల పిహెచ్‌సిలో హెచ్ఇఒగా పనిచేసి ఉద్యోగోన్నతిపై భీమవరం డిఎంహెచ్ఒ కార్యాలయానికి డిప్యూటీ డెమోగా రాజా వెళ్లారు. అనంతరం రాజా, ధనలక్ష్మి దంపతులకు దుశ్శాలువ కప్పి పూలమాలలు వేసి మెమెంటోను బహూకరించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ ఎంఎస్ఎన్ రెడ్డి, సూపర్‌వైజర్ ముద్రగడ శ్రీనివాసరావు, ఫార్మాసిస్టు డి.సుగుణ లక్ష్మి, ఎస్ఎన్‌లు ఎన్.లక్ష్మి, ఎం.సత్యవతి, లాబ్ టెక్నిషియన్ పి.రాజారమేష్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్లు వి.సుబ్బారావు, ఆర్.నాగేశ్వరరావు, ఎవి. కష్ణారావు, వై.వెంకటేశ్వరరావు. ఆరోగ్య, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

బివిసిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం మండలం ఓడలరేవు బోనం వెంకట చలమయ్య ఇంజినీరింగ్ కళాశాల్లో సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1997 వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ కళాశాలలో చదివిన సుమారు రెండు వేల మంది వివిధ రంగాలలో స్థిర పడిన శాస్త్రవేత్తలు, ప్రభుత్వ ఇంజనీర్లు, వివిధ దేశాలలో పని చేస్తూన్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు ఈ కార్యక్రమం లో పాల్గొని పాత జ్ఞాపకాలన్నీ నెమరువేసుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షురాలు డా. బోనం కనకదుర్గ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల సెక్రెటరీ బోనం కనకయ్య హాజరయ్యి, పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. లక్షలాది మందిని ఇంజినీర్లుగా తీర్చిదిద్దిన చరిత్ర తమ కళాశాలకు సొంతమన్నారు. డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలని పిలుపునిచ్చారు.కళాశాల ఆవరణలో ఇరవై సెంట్ల స్థలం పూర్వ విద్యార్థుల భవననిర్మాణానికి ఇస్తున్నట్లు కనకయ్య ప్రకటించారు.అలాగే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.మహేశ్వర్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి గురించి వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపలు డాక్టర్ ఎ.ప్రవీణ్, డాక్టర్ ఎస్.లక్ష్మీపతిరాజు, డాక్టర్ శ్రీపాద రామకృష్ణ, డాక్టర్ ఎస్.శ్రీకాంత్, డాక్టర్ ఆలపాటి రామకృష్ణ, డాక్టర్ టి.శరణ్ కుమార్, డాక్టర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ఇబ్బందుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గ్రామాలలో రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పులిదిండి నీటి సంఘం అధ్యక్షులు జుజ్జువరపు హరిబాబు, మెర్లపాలెం నీటి సంఘ అధ్యక్షులు కల్లూరి పుత్ర సాయిరాం అన్నారు. ఈ సందర్భంగా సోమవారం రాజవరం గ్రామం నుంచి పులిగింది వరకు గుర్రపు డెక్కతో పుడుకుపోయిన పంట కాలవను శుభ్రం చేయించారు. అలాగే లొల్ల రజక పేట నుంచి ముక్తేశ్వరం బ్యాంక్ కెనాల్ వరకు పిల్ల కాలవలను జెసిబి సాయంతో శుభ్రం చేయించారు.

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE KAKINADA
F.D.P.No. 1223/2018 in O.S.No. 83/2006

Between:-
Damu Rajyalakshmi and Others ...**Petitioners-Plaintiffs**
And
Mangu Sriramarao and Others ...**Respondents-Deffendants**

To:-
R10. Sunkara Srinivasa Rao S/o Rangayya, Age 48 years, business, D.no. 27-04-14,Temple Street, Kakinada.
R11. Sunkara Anupama W/o Srinivasa Rao, Age 44 years, business,D.no.27-04-14,Temple Street, Kakinada.
R12. Sayyed Jilani S/o Sayyad Moosa, Age 38 years, D.no. 3-15B-17a,Racherlapeta, Panduranga Temple Street, Kakinada.

పై నెంబరు పిటిషన్‌లో 10,to12 రెస్పాండెంట్స్ అయిన మీకు F.D.P.No. 1223/2018 లో శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాల యాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.22-12-2025సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
తాడిమళ్ళ వెంకట రమణమూర్తి
శ్రీమతి తాడిమళ్ళ రాజరాజేశ్వరి
న్యాయవాదులు, కొవ్వూరు
సెల్.9963383555

పాస్ పోర్ట్ పడిపోయినది

నా పేరు పితాని రాము, తండ్రి: నాగేశ్వరరావు తొండవరం గ్రామం, అంబాజీపేట మండలం డోర్ నెంబర్ 2-104 ,10-11-2025 తేదీన నా పాస్‌పోర్ట్ జిరాక్స్ తీసుకునేందుకు మా ఇంటి వద్ద నుండి అంబాజీపేట వెళ్లే మార్గంలో నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ **నెం.R4547407** పడిపోయినది. దయచేసి దొరికిన వారు నా అడ్రసుకు పంపించ కోరుచున్నాము.

పితాని రాము
తండ్రి నాగేశ్వరరావు
ముహూర్తాల చెరువు
తొండవరం గ్రామం అంబాజీపేట మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9912912699

CHANGE OF NAME

I **KAKARA JAYALAKSHMI** W/o Venkatarao Resident of Door no 3-109,Sakhinetipalli Village & Mandal, Dr.B.R.Ambedkar konaseema District, A.P.Have changed my name from **NALLI JAYALAKSHMI** (old name) to **KAKARA JAYALAKSHMI** (new name). Hence after all my documents (passport.....etc)and correspondence will continue with my new name **KAKARA JAYALAKSHMI.**

LOST OF MY ORIGINAL PASSPORT

On 13-12-2025 at about 11 AM while I was proceeding towards the colour xerox centre from my house D.No. 82-16-50, Barma Colony, Rajamahendravaram to Gandhipuram-3, Rajamahendravaram by my motor cycle as a Pillion ridor along with my Original Passport bearing No. **A 3781664** issued by the passport office at Hyderabad **on 11-09-1997** when I reached the colour xerox centre, Gandripuram-3, Rajahmundry I found missing the same. I request the public to believe the same to me if it will be traced.
Rajahmundry, Dt.14-12-2025

PUTRA DIVAKRUPA
Cell: 80089 15474

CHANGE OF NAME

I, **SHAIK FATIMA ZAHERA,** W/o. Shaik Mohamad Basha, D.No. 13-15-60/2, Kotilingala Peta, Sathram Veedhi, VTC: Rajahmundry Urban, E.G.District, A.P., Pin: 533101, I have changed my name from **TANGETI VENKATA LAXMI** (Old Name) to **SHAIK FATIMA ZAHERA** (New Name). Hence forth Iam being called **SHAIK FATIMA ZAHERA,** W/o. Shaik Mohamad Basha, for all purpose.

చీరలు, దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

సత్య సాయి సేవా సంస్థ విశాఖ వారి ఆధ్వర్యంలో 800 మంది వృద్ధులకు, వికలాంగులకు, పేదలకు దుప్పట్లు, చీరలు ఉచితంగా పంపిణీ చేశారు. ట్రస్ట్ అధినేత శివకోటి మధుసూదనరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలు నుంచి తమ బృందం 50 మంది సభ్యులుతో విశాఖ నుంచి ద్రాక్షారామం వచ్చి పేదలకు సేవ చేయడం మా అందరికీ ఆనందంగా ఉందని తెలిపారు. ద్రాక్షారామం బెస్తావీధి లో తమ బృందం స్వయంగా భోజనం వండి ప్యాకింగ్ చేసి వచ్చిన వారందరికీ పంపిణీ చేశామని వివరించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ పి.సుజాత దంపతులు విచ్చేశారు. సంస్థ ప్రతి రోజూ విశాఖపట్నం లో కెజిఎచ్ వద్ద 500 మందికి ఉచితంగా భోజనం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాట్ల అప్పారావు, నాగేశ్వరరావు, మాకం కామేశ్వరరావు, విస్సా ప్రగడ కృష్ణమూర్తి, మాకం పద్మావతి, యాట్ల రోజారాణి, విజయ, యాట్ల లక్ష్మీ, మాకం లక్ష్మీ , ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RASMECCC & SARC, నూకాలమ్మ గుడి వీధి, రామారావుపేట, కాకినాడ - 533 004

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు 2002.)

ఋణగ్రహీత : (1) శ్రీ కొరిపెల్ల విజయ భాస్కరరావు, తండ్రి : సత్యనారాయణ, డోర్.నెం. 2-6, పాణింగపల్లి గ్రామం, కె. గంగవరం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, **(2) శ్రీమతి కొరిపెల్ల కృష్ణకుమారి,** భర్త : భాస్కరరావు, డోర్.నెం. 2-6, పాణింగపల్లి గ్రామం, కె. గంగవరం మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

అకౌంట్ నెంబర్ : హౌసింగ్ లోన్ 30895983349, బ్రాంచ్ : భారతీయ స్టేట్ బ్యాంక్, రామచంద్రపురం బ్రాంచ్, రామచంద్రపురం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

చెల్లించవలసిన మొత్తం : హౌసింగ్ లోన్ అకౌంట్: 30895983349నకు రూ.1,06,348/- (రూపాయల ఒక లక్షల ఆరువేల మూడువందల నలభైఎనిమిది మాత్రమే) ది. 23-09-2025 వరకు మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఇతర ఖర్చులు.

డిమాండ్ నోటీస్ తేది : 23-09-2025

తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

తూర్పుగోదావరి జిల్లా, కె. గంగవరం మండలం, ద్రాక్షారామం సబ్ రిజిస్ట్రీ పాణింగపల్లి గ్రామ పంచాయతీ ఏరియా, పాణింగపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం. 55-5, డోర్ నంబర్ 4-62 దగ్గర, మొత్తం ఎ.2.74 సెంట్ల స్థలములో దక్షిణం వైపు ఎ.1.59 సెంట్లలో మధ్యస్థమైన ఎ.0.53 సెంట్ల విస్తీర్ణంలో వాయువ్యములో గల 181 చ॥గ॥ల స్థలం మరియు అందరి ఆర్.సి.సి. భవనం. డాక్యుమెంట్ నెం.3445/2008, తేది 8-12-2008 గల. కరిపెల్ల సత్యనారాయణగారి కుమారుడు కొరిపెల్ల విజయ భాస్కర రావుకు చెందినది.

సరిహద్దులు (సేల్ డీడ్ ప్రకారం) : తూర్పు : 28'6" కమ్మ లక్ష్మీనారాయణ గారి స్థలం. **దక్షిణం** : 58'0" కొరిపెల్ల విజయభాస్కరరావుగారి స్థలం; **పడమర** : 27'6" రోడ్డు; **ఉత్తరం** : 58'0" కమ్మ లక్ష్మి నారాయణ గారి స్థలం

పైన ఉదహరించిన పేరు గల ఋణగ్రహీత భారతీయ స్టేట్ బ్యాంక్, రామచంద్రపురం బ్రాంచ్, రామచంద్రపురం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి హౌసింగ్ లోన్ / టెర్మ్ లోన్ పొందియున్నారు. హామీలు / స్థిరాస్తుల తనఖాపై హామీదారుల పూచీకత్తుననుసరించి పైన పేర్కొన్న ఋణగ్రహీతకు బ్యాంకు ఋణం ఇవ్వడం జరిగింది. పైన పేర్కొన్న ఋణగ్రహీత బ్యాంకు షరతులు, నిబంధనలను అనుసరించి ఋణము పొందియున్నారు. మరియు సదరు ఋణగ్రహీత సక్రమంగా ఋణము చెల్లించనందున, వారి ఖాతాను NPAగా రిజర్వు బ్యాంకు ఆదేశాలననుసరించి పరిగణించడమైనది. SARFAESI ACT క్రింద జారీ చేయబడిన ఈ నోటీసు ఋణగ్రహీత చిరునామా సక్రమంగా లేనందువల్లను లేక వారు ప్రస్తుత చిరునామాలో లేనందువల్లను లేక ఎలాంటి సమాధానం మీ నుండి అందలేని కారణంగా లేక మీకు పంపబడిన డిమాండు నోటీసును వెనక్కి త్రిప్పి పంపుట వలన ఈ నోటీసు ప్రచురితమైన తేది మొదలుకొని 60 రోజుల వ్యవధిలోగా ఋణగ్రహీత పైన పేర్కొన్న చెల్లించవలసిన అసలు వడ్డీ (అంగీకరించిన వడ్డీ రేటు) మరియు ఇతరత్రా ఖర్చులు, మీ కారణంగా బ్యాంకుకు సంబంధించిన ఖర్చులు అన్నిటినీ అణా పైసలతో సహా బ్యాంకుకు చెల్లించవలెను. లేని పక్షంలో వసూళ్ళ నిమిత్తం ఋణగ్రహీతపై SARFAESI ACT క్రింద తగు చర్యలు తీసుకొనబడతాయి.

తేది : 15-12-2025
ప్రదేశం : కాకినాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పురపాలక సంఘ కార్యాలయము, పిఠాపురం

ఆర్.ఓ.సి. నెం.2039/2011-A1, తేది.15-12-2025

బహిరంగ వేలం నోటీసు

పిఠాపురం పురపాలక సంఘమునకు 2025-2026 సంవత్సరమునకు సంబంధించి మున్సిపల్ కళ్యాణ మండపము నెలవారి అద్దె చెల్లింపు ప్రాతిపదికపై 3 సంవత్సరములు పాటు లీజుకు ఇచ్చు నిమిత్తం తేదీ.22-12-2025 న అనగా సోమవారం మధ్యాహ్నం 3.00లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. కావున ఆసక్తి గలవారు బహిరంగ వేలంలో పాల్గొని లీజును పొందగలరు.

వ. నెం.	లీజు వివరములు	ముందుగా చెల్లించవలసిన సొమ్ము	సాల్వెన్సీ విలువ	చెక్కులు
1	మున్సిపల్ కళ్యాణమండపం	5.00 లక్షలు	2,00,000/-	2 ఖాళీ చెక్కులు

<u>షరతులు:</u>
1. ఈ వేలం వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు క్రింది సంతకముదారులకు పూర్తి అధికారము కలదు.
2. కౌన్సిల్ వారి నిర్ణయమునకు లోబడి మాత్రమే మీకు ఉత్తర్వులు జారీ చేయబడును.

సం/- **కమిషనరు,** పిఠాపురం పురపాలక సంఘం

పురపాలక సంఘ కార్యాలయము, నిడదవోలు

ఆర్.ఓ.సి. నెం.13/2025/ఇ1, తేది.15-12-2025

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

నిడదవోలు పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ సాధారణ నిధులు మొత్తము రూ. 18.22 లక్షల అంచనాల విలువ గల 4 పనులు చేయుటకు 7 రోజుల కాలపరిమితి కలిగిన షార్ట్ టెండరును, మున్సిపల్ సాధారణ నిధులు మొత్తము రూ. 23.63 లక్షల అంచనాల విలువ గల 2 పనులు చేయుటకు 14 రోజుల టెండరును ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించడి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.13-12-2025 సాయంత్రం గం॥ 03.00ల నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.29-12-2025 ఉదయం గం॥ 10.30ల వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.29-12-2025 ఉదయం గం॥ 11.00ల వరకు
4) టెండరు తెరచుట : తేది.29-12-2025 ఉదయం గం॥ 11.30ల నుండి

<u>పై తెలిపిన పనులలో షార్ట్ టెండరు</u>

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.13-12-2025 సాయంత్రం గం॥ 03.00ల నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.20-12-2025 ఉదయం గం॥ 10.30ల వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.20-12-2025 ఉదయం గం॥ 11.00ల వరకు
4) టెండరు తెరచుట : తేది.20-12-2025 ఉదయం గం॥ 11.30ల నుండి

సం/- **శ్రీమతి టి.ఎల్.పి.ఎస్.ఎస్.కృష్ణవేణి**
కమిషనరు
నిడదవోలు పురపాలక సంఘము

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కొవ్వూరు
O.S.No.171/2004

కోయ మాధవరావు ...వాది
మరియు
కోయ లక్ష్మీబాయి వగైరాలు ...ప్రతివాద్లు

టు.
7. కోయ మధుసూదన ప్రసాద్ S/o. (లేటు) సుబ్బారావు, C/o. Padma Nursing Home, Near Menta Vari Satram, Powerpet, Eluru.
8. కోయ శ్రీనివాసరావు S/o. (లేటు) సుబ్బారావు, C/o. Padma Nursing Home, Near Menta Vari Satram, Powerpet, Eluru.
9. ముత్యాల పద్మజ W/o. రామసుబ్బారావు, Gandredu Gollalamamidada Mandal, E.G.Dt.

పై నెంబరు దావాలో 7 టు 9 ప్రతివాద్లు అయిన మీకు ఎన్నిసార్లు దావా సమనులు పంపించు చున్ననూ మీరు బుద్ధి పూర్వముగా తీసుకొనకుండా నిలువరించుచున్నందున శ్రీ కోర్టువారు సబ్స్టి ట్యూట్ సర్వీస్ ద్వారా అమలు చేయమని ఆర్డరు వేసినందున, యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది.కావున **ది.31-12-2025**వ తేది ఉదయం **గం॥10.30ని॥లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయి వున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించడమగును.

<u>**వాయిదా తేది.31-12-2025**</u>

MADDIPATI SRINIVAS
Advocate,Kovvur.
Cell.9346650165

నోటీసు
మహారాజశ్రీ పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.353/2024, I.A.No.719/2017 in O.S.No. 11/2016

Between:-
చొప్పిర్ల సునీల్ రాఘవేంద్ర స్వామి అండ్ అనదర్స్ ...**పిటీషనర్స్/వాదులు**
మరియు
చొప్పిర్ల సుబ్బరాజు అండ్ అనదర్స్ ...**రెస్పాండెంట్లు/ప్రతివాదులు**

టు.
రెస్పాండెంట్.21
గొనెల ఫాల్గుణరావు తండ్రి(లేటు)వెంకటరావు, హిందు వయస్సు 45సం॥లు గ్రామపంచాయితీ ఆఫీసు దగ్గర సర్పవరం గ్రామం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.

డిఫాల్ట్ ఆర్డర్‌ను సెట్ అసైడ్ చేయమని దాఖలు చేసిన పై నెంబరు పిటిషనులో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నాందున పై కోర్టు వారి ఆదేశం ప్రకారం మీకు తెలియచేయునది ఏమనగా పై నంబరు గల పిటిషను **16-12-2025**వ తేదీను వాయిదా అయివున్నది. కావున ఆరోజు ఉదయం **గం.10.30ని॥లకు** పై కోర్టువారి ఎదుల మీరు స్వయముగా కాని, ఒకీలు ద్వారా కాని హాజరు అయ్యి పై పిటిషనులో మీకేమయినా ఆక్షేపణలు వుంటే తెలియచేయవలెను. లేనిచో పై పిటిషన్‌ను మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీ చేయడం అయినది)
పి.వి.ఎస్.ఆర్.మూర్తి
అడ్వకేట్
పిఠాపురం కుంచివారి వీధి, పిఠాపురం
ది.28-11-2025 సెల్.9848006149